"సుధా ...! నీకు లెటరొచ్చిందిరా అబ్బాయ్ !"

లోపలినుంచి వచ్చి, సంతకం పెట్టి కవరు తీసుకుని, ఒకసారి అటూ ఇటూ అయోమయంగా చూసుకుని, "మా ఫ్రెండ్ దగ్గరి నుంచమ్మా" అంటూ లోపలికెళ్లి కవరు చించేడు సుధాకర్.

అది ఒక అమ్మాయి దస్తూరిలాగుంది.




"శ్రీ సుధాకర్ గారికి,

నమస్కారములు. మీరు పెళ్లిచూపులలో చూచిన శ్యామలని నేను. దయయుంచి మీరు పూర్తిగా చదివిన వెంటనే ఈ ఉత్తరం చింపెయ్యండి. మీరు చదువుకున్న వారనీ, విశాలహృదయంతో సన్నర్థం చేసుకుంటారనీ, ఆశిస్తూ ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. దయయుంచి అన్యథా భావించకండి.

సమాజం అన్నివిధాలా అభివృద్ధి చెంది, నాగరికతా శిఖరాలకు ఒకవైపు పరుగెడుతుంటే, వేరొకవైపు సనాతనావారాలు, మూఢ నమ్మకాలు, సమాజాన్ని వెనుకకు లాగుతున్నాయి. మధ్యలో నలిగిపోతున్నది నాలాటి వారు.

పెళ్లి చూపుల నాటి సంఘటన తీసుకుంటే, అక్కడ నేనొక వ్యక్తిననీ, నాకూ వ్యక్తిత్వ ముందన్నట్లుగా మీరు వ్యవహరించారా! నా గురించి ప్రతివిషయము అడిగారు గాని, కనీసం మీరు మీ పేరైనా చెప్పారా? మరి వివాహబంధం ఇరువురికి సమానం కాదా? విద్యావంతులైన మీరే ఈ విధంగా ప్రవర్తిస్తుంటే, ఇక ఈ సమాజానికి విముక్తి ఎప్పుడు?

ఇక నా మనవి. మీకు, మీ వారికి, నేను సంతృప్తికరంగా అగుపించినట్లు, సిద్ధాంతి గారి ద్వారా తెలిసింది కానీ ఒక దురదృష్టకరమైన విషయం తలెత్తింది. అదే వరకట్న పిశాచం.

మా నాన్నకి ఉండే కోరిక, తన కూతురు ఒక పెద్ద ఆఫీసరు భార్య అయి సుఖపడాలని. కానీ కేవలం డబ్బు పోసి ఆ సుఖాన్ని నాకు కొని పెట్టడం మా నాన్నకు తలకు మించిన పని.

ఒక చిన్న విషయం. మీరు యు. పి. యస్. సి. పరీక్షకు వెళ్లారు. మీ కృషి వలన ఇంటర్వ్యూలో కూడా సెలక్టయ్యారు. కానీ ఇంటర్వ్యూ బోర్డులోని వారు లంచగొండులై ఉంటే, వారడిగినది మీరు ఇవ్వలేక పోయుంటే, మీరు సెలక్టయ్యేవారా? అప్పుడు మీరెలా బాధపడతారు నేను కూడా మీరు చేసే ఇంటర్వ్యూకి తయారయాను. కుట్లు, అల్లికలు నేర్చుకున్నాను; సంగీతం సాధన చేసాను. కానీ నాకృషికి ఫలితంశూన్యం. కేవలం ఒక ఇరవైవేలు మీ ముందు పోస్తే, మీరు నన్ను ఇంటర్వ్యూలో సెలక్ట్ చేస్తారు. లేకపోతే లేదు. ప్రభుత్వంలో ఒక అంగమవబోతున్న మీరే ఇలా ప్రవర్తించటం 'కంచే చేను మెయ్యటం'.దయయుంచి విశాల హృదయంతో వ్యవహరించండి. మీ వారిని నొప్పించమని నే కోరను. వారిని ఒప్పించే ప్రయత్నంచేయండి. లేదా, కట్నం 'ఇంత' ఇవ్వమని అడగకండి. దయయుంచి అమ్మాయి 'నచ్చలేదని' కబురు పెట్టండి. అపుడు "మన ఖర్మ" అనుకుంటారు వాళ్లు, లేకపోతే, తన కూతురికి ఒక మంచి సంబంధం చూడలేని తమ అశక్తతను తలచుకొని కుమిలిపోతారు నా తల్లిదండ్రులు. దయయుంచి వారిని అటువంటి బాధకు గురిచేయకండి. ఈ ఉత్తరం ద్వారా నేను మిమ్మల్ని కోరుకోదలిచింది అదే...దయచేసి యీ ఉత్తరాన్ని సహృదయంతో చదివి చింపేయండి.

సెలవు.

ఇట్లు,

శ్యామల.

ఉత్తరం మరోసారి చదువుకున్నాడు సుధాకర్ దాన్ని మడిచి జేబులో పెట్టుకుం

[46 వ పేజీ చూడండి]

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు—17

దేవి
మిత్ర
REGD
వాడండి ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన,
లేక అగిపోయినబహిష్టకు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

Estd : 1959 Phone 440603
వీనస్ ట్యుటోరియల్ కాలేజి
53-A వుస్మాన్ రోడ్, టి నగర్, మద్రాసు-17.
1. ఆంధ్ర మెట్రిక్ (మార్చి 1975)
2. బెనారస్ మెట్రిక్ [బాలికలుమాత్రము] (మార్చి 1975)
వెంటనే చేరండి! తరగతులు ప్రారంభమైనవి.
వై. రామోజిరావు, M A;MEd; (ప్రిన్సిపాల్)



ఫ్లూ, రొంప మరియు మలేరియా
జ్వరం నుండి సురక్షక
మరియు శీఘ్ర నివారణ నిమిత్తం
త్రిశూన్ బిళ్లలు
కడుపుబ్బరించే అజీర్ణ
బాధలనుండి శక్తివంతమైన
శీఘ్ర నివారణ నిమిత్తం
అభయాసన్ బిళ్లలు
ఝండూ ఫార్మసుటికల్ వర్క్స్ లి.,
బొంబాయి 400 025
ఎల్ల చోట్లా లభించుచున్నవి.
స్టాకిస్టులు : మెస్సర్స్: దామోదర్ & కో.,
113, నైనప్ప నాయకన్‌వీధి, మద్రాసు-1.

## ఇంటర్వ్యూ

(7వ పేజీ తరువాయి)

గబగబా హాల్లోకివచ్చాడు. "మరి నేవెళ్తానండీ ఇరవై వేలయితే వారు ఒప్పుకోలేరు. అయినా చెప్పి చూస్తా" అని లేవబోయిన సిద్ధాంతి "సిద్ధాంతిగారూ ఆగండి!" అన్న సుధాకర్ పిలుపుకి మళ్లీ చతికిల బడ్డాడు.

"నాన్నా!" అంటూతండ్రివద్దకు వచ్చాడు సుధాకర్.

అతనితల్లీ, తండ్రీ, సిద్ధాంతీ అతనికేసీ ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"నాన్నా ఏమిటేది ? నన్ను ఇరవైవేలకు అమ్ముతారా ? నా చదువూ, విజ్ఞానం ఇవన్నీ ఇటువంటి దురాచారానికే ఉపయోగ పడుతున్నాయా ? ఒద్దు...నాన్నా ... ఒద్దు ... డబ్బుతో మనుషుల విలువ కట్టకండి ..." ఉద్వేగంతో ఊగిపోతున్నాడు సుధాకర్.

"ఏమిటిరా ? నీ కేమీ తెలియదు, పెద్దవాళ్లం మేం చూసుకుంటాం గదా!"

"నాన్నా! మీ ముందు నిలబడి, ఇంత వరకు మాట్లాడి ఎరుగను. కానీ, ఈ అన్యాయం నేను సహించలేను నాన్నా! కేవలం డబ్బుతో ఒక అమ్మాయి నా భార్య అయ్యే హక్కు సంపాదించటం అన్యాయం నాన్నా ...నా వ్యక్తిత్వం, నా సంస్కారం, నా విజ్ఞానం, కించపడటం లేదా నాన్నా?

అమ్మా! నాన్నా! శ్యామల నాకు నచ్చింది. మీకు ఇష్టముంటే కట్నం లేకుండా ఈ పెళ్లి జరిపించండి. లేదా ... నన్నిక జీవితంలో పెళ్లి చేసుకోమని అడగకండి..." అంటూ అక్కడ నుంచి గబగబా వెళ్లిపోయాడు.

సిద్ధాంతి గుడ్లప్పగించి చూస్తున్నాడు.

కుమిలిపోతున్న కొడుకుని చూసి, గంభీరంగా అన్నాడు తండ్రి.

"సిద్ధాంతిగారూ! మీరు వెళ్లిరండి. వారివ్వగల లాంఛనాలేవో వారినే నిర్ణయించి యివ్వమనండి" అన్నాడు.

2-8-'74 సంచికలో
అంతకని
అనుబంధాలు
కొత్త సీరియల్
ప్రారంభం!

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna